19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 26 జూన్ 2025 పేజీలు : 8

# ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించండి

- రేర్ ఎర్త్ ఎగుమతులపై చైనా ఆంక్షలు.. తయారీ రంగంపై తీవ్ర ప్రభావం
- కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25 :** రేర్ ఎర్త్ ఎగుమతులపై చైనా విధించిన ఆంక్షలు తెలంగాణలోని తయారీ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని, వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని ప్రత్యామ్నాయాలపై కేంద్రం దృష్టి సారించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. ఆ మేరకు బుధవారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ప్రత్యేకంగా సమావేశమై వినతి పత్రం సమర్పించారు. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తికి అవసరమైన రేర్ ఎర్త్ మాగ్నెట్లు, కీలక ముడి పదార్థాలు, రసాయనాలు ఎక్కువగా చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఈ తరహా పదార్థాల ఎగుమతులపై ఆ దేశం తాజాగా ఆంక్షలు విధించింది. ఆ ప్రభావం ఎలక్ట్రానిక్స్, ఈవీలు తయారు చేసే పరిశ్రమలపై పడింది. రాబోయే రోజుల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ముఖ్యంగా తెలంగాణలో తయారీ రంగంపై ఈ ప్రభావం ఎక్కువగా పడుతుంది' అని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఎలక్ట్రానిక్స్, ఈవీ తయారీ పరిశ్రమలకు ఇబ్బంది కలగకుండా వాస్తవ పరిస్థితిని సమీక్షించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

**పారిశ్రామిక రంగం బలోపేతానికి సహకరించండి**

రాష్ట్రంలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ముఖ్యంగా హైదరాబాద్-నాగ్‌పూర్, హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-బెంగళూరు మరియు హైదరాబాద్-విజయవాడ ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వివరాలు వివరించారు. జహీరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అవసరమైన మౌలిక సదుపాయాల కోసం రూ.400 కోట్ల నిధులు పీఎం గతిశక్తి పథకం కింద మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధి..**

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ నిలిచిపోయిందని కేంద్రమంత్రికి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. అయితే.. ఇందులో భాగంగాఉన్న ఫార్మా సిటీని ప్రభుత్వం ఇప్పుడు 'ఫ్యూచర్ సిటీ'గా అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ఇందుకు సహకరించాలని కోరారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి సహా పలు నోడ్స్‌కు కేంద్రం నిధులు విడుదల చేసేలా చొరవ చూపాలని కోరారు. తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వండి కేంద్రం ప్రతిపాదించిన 100 పారిశ్రామిక పార్కుల పథకం కింద తెలంగాణలో పార్కుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, ఇప్పటికే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ అభిప్రాయాలు పంపినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులకు తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు. హైదరాబాద్‌లో జాతీయ డిజైన్ సెంటర్ ఏర్పాటు చేయండి దేశంలో డిజైన్ రంగాన్ని ఉద్ధరిస్తూ, మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తుల ద్వారా గ్లోబల్ గుర్తింపు సాధించేలా హైదరాబాద్‌లో జాతీయ డిజైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్రం ప్రతిపాదించిందన్నారు. ఇది దేశవ్యాప్తంగా డిజైన్ థింకింగ్‌కు కేంద్రంగా

-మిగతా 2లో

## బీర్‌పూర్ మండలంలో

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**చురకలు విలేకరి. బీర్ పూర్ జూన్ 25:** బీర్ పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయలను, 50మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 50 లక్షల 5వేల రూపాయల విలువగల చెక్కులను బీర్ పూర్ మండల రైతు వేదికలో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తా. అని అన్నారు.అటవీ పర్యావరణ అనుమతుల విషయం లో ఆలస్యం అవుతుంది.రాష్ట్ర ,కేంద్ర స్తాయి ఉన్నత స్థాయి అటవీ అధికారులు సువర్ణ,త్రినాథ రావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది.ఎంపీ అరవింద్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు.ఇరిగేషన్ %ణవ,వవ% రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సెక్రటరీ రవి నాయక్ ఐఏయస్ కలిశారనీ,త్వరలో స్పష్టత వస్తుందని అన్నారు. SEAC,SEIAA అనుమతులు కావాలని అన్నారు.కనీస పరిజ్ఞానం లేకుండా కొందరు కావాలని రోల్లవాగు ప్రాజెక్ట్ పై రాజకీయం



చేస్తున్నారని,రోల్లవాగు పూర్తి కోసం, రైతులకు న్యాయం కోసం కృషి చేస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు.బీర్పూర్ మండలానికి నాణ్యమైన వైద్యం కోసం 1 కోటి 50 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం.బాలికల కోసం కస్తూర్బా గాంధీ విద్యలయం మంజూరు చేయటం జరిగింది.శాశ్వత భవన నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరు కు కృషి చేస్తానని అన్నారు బీర్ పూర్ మండలం లో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం. రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాలకు మంజూరుకు కృషి చేస్తాం.దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగుతుంది.పాఠశాల ఏకరూప దుస్తులు మహిళ సంఘాల ఆధ్వర్యంలో రూపొందుతున్నాయి. మహిళ సంఘాల ఆర్థిక బలోపేతంకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది.గురుకుల విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం కోసం హాస్టల్ లలో డైట్ ఛార్జీలను పెంచడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో %ఖసఎఎ% జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో లచ్చాలు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఉపసర్పంచ్. లు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ

# సేవలందించాలి





**జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 25:** పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, పరిసరాలను ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్లను పరిశీలించారు.సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్ఒపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా

-మిగతా 2లో

# సింగరేణి భవిష్యత్తు కోసం కృషి చేస్తా

**మంత్రి డా. వివేక్ వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25 .** సింగరేణి భవిష్యత్తు కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి 14 మంది బొగ్గుగని కార్మికుల డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ: బొగ్గుగని కార్మికులంటే మా కాకా డా. వెంకటస్వామి కి అమితమైన ప్రేమ ఉండేది. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో, నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థ మూసివేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు తో చర్చించి, ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకున్నారు అన్నారు. లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారు. అని పేర్కొన్నారు""ఈరోజు సింగరేణి సంస్థ లాభాల బాటలోకి రావడానికి, కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ప్రధాన కారణం. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. అని అన్నారు"గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, సంస్థ అభివృద్ధికి తగిన ప్రయత్నం జరగలేదు. కేవలం నిధుల వాడకానికే పరిమితమైంది. ఇకపై కొత్త గనులు, కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై దృష్టి పెడతాం. కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న కుటుంబాలు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశం వారి జీవితాలకు మేలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## గాయత్రి బ్యాంకు సేవలను
# సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 25:** గాయత్రి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మెట్పల్లి గాయత్రి బ్యాంకులో ఖాతాదారుడైన కుస్తాపూర్కు చెందిన ఎర్ర ముత్తన్న కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, గాయత్రి నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ద్వారా రూ. 1 లక్ష చెక్కు మంజూరైంది. బుధవారం మంజూరైన చెక్కును తహసీల్దార్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, బ్యాంకు మేనేజర్ శివకుమార్ మృతుని కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మధు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన దశాబ్దాల కల

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జగన్నాథపూర్ గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని జగన్నాథ్పూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి ఇటీవలే ప్రభుత్వం రూ.17 కోట్ల నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం జగన్నాథ్పూర్ గ్రామస్తులు మాజీ మంత్రి జీవన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఇందిరాభవన్ వరకు సంప్రదాయ డోలు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించి మాజీ మంత్రి జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. జగన్నాథపూర్ ప్రజల దశాబ్దాల కలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విధులను మంజూరు చేయించారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ...

**మొదటి పేజీ తరువాయి....**ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సురేష్ బాబుకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించండి

**మొదటి పేజీ తరువాయి.....** మారుతుందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంలో తెలంగాణ భాగస్వామ్యం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేస్తోందని, కేంద్రంతో కలిసి వికసిత్ భారత్ 2047 లక్ష్యం సాధనలో రాష్ట్రం ముందుంటుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25:** క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మహిళలలో వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా ఏవిదంగా గుర్తించడం, ఈ క్యాన్సర్లు రావడానికి గల కారణాలు, ఈ యొక్క క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవలసిన హెచ్పీవి వ్యాక్సినేషన్ గురించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి సహకారంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. క్యాన్సర్‌ను ముంద స్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మహిళల్లో సాధారణంగా వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ల గురించి అవగాహన కల్పించారు. క్యాన్సర్ స్క్రీనింగ్, వ్యాధి గుర్తింపు పద్ధతులు, ఆరోగ్యకర జీవన శైలి గురించి ప్రెజెంటేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. గూడూరి హేమంత్ ఐఎంఏ ప్రెసిడెంట్, డా. ఆకుతోట శ్రీనివాస రెడ్డి ఎండీ, ఐఎంఏ సెక్రటరీ, డా. సి.పద్మిని కుమార్ ఎండీ డీజీవో, డా. గూడూరి శ్రీలత, పోలీస్ కార్యాలయ ఏవో శశికళ, ఎస్ఐ గీత, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25 :** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణం లోని 20వ వార్డులో రూ.20లక్షలతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైనేజి పనులకు ఆయన స్థానిక నాయకులతో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, యా వర్ రోడ్డు 100 ఫీట్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు చేపట్టడానికి కేంద్ర మంత్రిని కలిసి విన్నించినట్లు తెలిపారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తు అవసరాలకు ఆలోచన చేసి పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అనుమల్ల కృష్ణహరి, ఆడువాల లక్ష్మణ్, బాలే శంకర్, చేట్పల్లి సుధాకర్, క్యాదాసు నాగయ్య, మహేందర్, ఏఈ అనిల్, నాయకులు గిరి, ప్రభాత్ సింగ్ ఠాకూర్, రాజ్ కుమార్, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 25.:** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ ఆధ్వర్యంలో స్తంభంపల్లి మహాత్మా జ్యోతిరా వు పూలే బీసీ సంక్షేమ గురుకు ల పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక వారో త్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో స్లోగన్స్, పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ ప్రోగ్రాం తో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ధర్మపురి సిఐ రామన ర్సింహారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి,మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థా ల గురించి విద్యార్థులకు వివరిం చారు. విద్యార్థులు ఇలాంటి మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ లాం టి వాటి పై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, ప్రొహిబిషనరి సబ్ ఇన్స్పెక్టర్ సతీశ్,వెల్గటూర్ పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుడి జన్మదిన వేడుకలో డాక్టర్ రఘు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 25 :** రాష్ట్ర బీజేపీ నాయకుడు డాక్టర్ రఘు తన నివాసంలో చిన్ననాటి స్నేహితుడు గుంటుక రవి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్ననాటి స్నేహితుడు రవి చదువు రోజుల్లో తన చిలిపి చేష్టలతో అందరినీ ఆకట్టుకునేవారని, ఆటపాటల తో పాటు విద్యారంగంలోనూ మంచి ప్రతిభను కనబరిచేవారని అన్నారు. వారి స్నేహం అప్పటినుంచి ఇప్పటివరకు మధురమైన అనుబంధంగా కొనసా గుతోందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో సుఖేందర్ గౌడ్, గంగుల శీను, దేవేందర్ గౌడ్, ఇందూరి సత్యం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , జూన్ 25:** పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.మెట్ పల్లి పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 28,60000. లక్షల రూపాయల విలువ గల కోరుట్ల నియోజకవర్గ గ్రామ పట్టణ లకు చెందిన 52.లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మాట్లాడుతూ సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని పేదవారు అత్యవసర చికిత్స పొంది నా వారికి ఎంతో లబ్ధి చేకూరుస్తుందని ఇది నిరుపేద కుటుంబాలు అప్పుల బారిన పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇటువంటి కార్యక్రమంలో ఎక్కువ నిధులు కేటాయించిందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలు రైతులు ఆనందంగా ఉన్నారని సీఎం మహిళలకు ఉచిత ప్రయాణం నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం రైతు భరోసా భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారంఎన్నో పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్, మాజీ ఎంపిటిసి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్,మాజీ సర్పంచ్ బుడత సుదర్శన్,మాజీ ఎంపిటిసి సింగరపు అశోక్,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్ మొగలి రాజేందర్,తోగిటి నాగరాజు,ఎట్టెం మల్లేశ్,పిట్టల వెంకటేష్,శ్రీనివాస్,రెండ్ల వెంకటేష్,కనుక దినేశ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటలు నిర్వహించాలి




**జగిత్యాల ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటలు చేయాలనీ సిపిఐ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర రెడ్డి ఫంక్షన్ హాల్ లో సిపిఐ 9వ మండల మహాసభను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు సమరశీల పోరాటాలు చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన పేదలకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకంలో పారదర్శకతను పాటించాలని గత ప్రభుత్వ విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని చెబుతూ ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు.ఒక శతాబ్దం పూర్తి చేసుకున్న పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని, ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు చేయాలని భూమేశ్వర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు, ఎత్తుపల్లాలను చూసిందన్నారు.సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల కోసం పోరాడుతుందని భూమేశ్వర్ తెలిపారు.ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాట త్యాగాల గుర్తులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాచర్ల సురేష్, గుడ్ల శ్రీనివాస్, బొమ్మన శంకర్, బొమ్మన బాబు, దీకొండ రవికుమార్, శ్రీగిరి రాజకుమార్, ఆత్మకూరి రాజేశం, సిపల్లి బాబు, బత్తుల రామకృష్ణ, కోలాపురి హనుమంతు, మల్యాల అంజయ్య, మల్లారపు భూమయ్య, మల్యాల ఎర్రయ్య, నాగవత్ గంగానాయక్, లింగంపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూమి సాగును అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-భూ భారతిలో పాస్ బుక్ అందించాలి**
**-జిల్లా కలెక్టర్‌కు దళిత రైతు గంగయ్య వినతి**



**జగిత్యాల ప్రతినిధి :** గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ భూ పంపిణీ కార్యక్రమం ద్వారా ఇచ్చిన భూమిని సాగుచేసుకోకుండా అడ్డుపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడమే కాకుండా భూ భారతిలో నాకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని కోరుతూ జగిత్యాల రూరల్ మండలం గూట్రాజ్ పల్లె కు చెందిన కళ్లెపెల్లి గంగయ్య అనే దళిత రైతు బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. గంగయ్య తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల రూరల్ మండలం గూట్రాజ్ పల్లెలో 439/12 సర్వే నంబర్ లో భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ భూ పంపిణీ కార్యక్రమంలో ఇవ్వగా అప్పటి నుండి భూమిని తహసీల్దార్ సూచించిన మ్యాప్ ప్రకారం కొన్నేళ్లుగా ఖాస్తూ చేస్తూమా కుటుంబం జీవనం సాగిస్తున్నాము. ఇట్టి భూమిలో భావి తవ్వుకుని కరెంట్ మోటార్ పెట్టుకుని సాగు చేస్తూ కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నానని,అయితే ఇట్టి భూమికి రెవెన్యూ అధికారులు లొకేషన్, మ్యాప్ కూడ ఇచ్చారని వివరించారు.మా గ్రామానికి చెందిన రాజకీయ నాయ కుడు నాపై కక్ష గట్టి మా సోదరులకు ఇందులో పాలు ఉన్నదని రెచ్చగొడుతూ అభూమిని సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అట్టి భూమిపై ఆధారపడి మా కుటుంబం జీవనం సాగిస్తున్నామని తెలిపారు. సాగును అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని గంగయ్య కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ అధికారులు అట్టి భూమికి నాకు పూర్తి అధికారాలు కట్టబెట్టేలా పట్టాధారు పాస్ బుక్ అందించేలా చర్యలు తీసుకోవాలని గంగయ్య కలెక్టర్ ను కోరారు.

## హత్యకేసులో ఏడుగురు నిందితులకు జీవితఖైదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో పదాల రాజా రెడ్డి హత్య కేసులో ఏడుగురు నిందితులకు జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి బుధవారం తీర్పు వెలువరించారు. 2021 జూన్ 15న జరిగిన ఓ వివాహ కార్యక్రమ అనంతరం పదాల రాజారెడ్డికి సుంకె రమేష్ కు వాగ్వాదం చోటు చేసుకోందని, పడాల రాజారెడ్డిని చంపాలని నిర్ణయిం చుకొని సుంకె రమేష్ తన కుటుంబసభ్యులైన సుంకె రాజు, సుంకె రంజిత్, సుంకె సురేష్, సుంకె లక్ష్మి, సుంకె రాజేశ్వరీ, సుంకె దశరథ్ లు దాడికి పాల్పడగా, తీవ్ర గాయాలపాలైన పదాల రాజారెడ్డిని మెట్పల్లి ఆస్పత్రికి తర లించగా అక్కడి నుండి మరోఆస్పత్రికి తరలిస్తున్న క్రమం లో మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను కోర్టులో ప్రవేశపెట్టగా విచారణ చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితులకు జీవితఖైదు విధిస్తూ, ఒక్కొక్కరికి రూ.3500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులకు శిక్షపడటానికి కృషి చేసిన పిపి మల్లికార్జున్, ఏఎస్ఐ వెంకట్రావు, సీఐ శ్రీను, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , జూన్ 25 :** మండలంలోని ప్రాథమిక పాఠశాల విట్టంపేట్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు, పెన్సిల్లు ఇతర సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సురిగి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు సన్నీ, రవితేజ సతీష్ లు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్ కుమార్ గారు, ఉపాధ్యాయ బృందం భానుతేజ, లక్షణ, సుచిత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , జూన్ 25 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తీపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు. వారి వెంట మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కిసాన్ సెల్ వాకిటి సత్యం రెడ్డి,ఫిషర్మెన్ కమిటీ సభ్యులు రుత్త నారాయణ,మల్లాపూర్ అద్యక్షులు చిన్న రెడ్డి, కుతుబ్ ఉద్దీన్ తదితరులు వారి వెంట ఉన్నారు.

## మెడికల్ కాలేజీల భవితవ్యం తెలియని రేవంత్ రెడ్డి పాలన

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**




**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , జూన్ 25:** బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల భవితవ్యం సదువు విలువ తెలియని రేవంత్ రెడ్డి పాలనలో ప్రశ్నార్థకంగా మారడం అత్యంత శోచనీయం.జగిత్యాల మెడికల్ కాలేజీతో పాటు పాటు 25 మెడికల్ కాలేజీల్లో సౌకర్యాలు, వసతులు నిబంధనలకు అనుగుణంగా లేవని, ఈనెల 18 న హెల్త్ సెక్రటరీ, డిఎంఇ ఎన్ ఎం సి ముందు ప్రత్యక్షంగా హాజరు కావాలని తాఖీదులు ఇవ్వడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం. పరిపాలన గాలికి వదిలేసి ప్రతీకార రాజకీయాలు చేస్తున్న రేవంత్ రెడ్డి.26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో చదువుతున్న వందల మంది విద్యార్థుల భవిష్యత్తుకు ఎవరు భరోసా?మీ పరిపాలన వైఫల్యం మెడికల్ విద్యార్థులకు శాపంగా మారుతున్నది.ఇప్పటికైనా కళ్ళు తెరిచి 26 మెడికల్ కాలేజీల భవితవ్యాన్ని కాపాడండి. తక్షణమే మెడికల్ కళాశాలలకు కావాల్సిన నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి .ఎంతో శ్రమించి డాక్టర్ కావాలనే కలను సాకారం చేసుకునే విద్యార్థులు జీవితాలను నిలబెట్టండి.

# పి.జి.హెచ్.ఎంలతో పాటు ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం పదోన్నతులు కల్పించాలి

## -టి.జి.యు.ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 25,:౹** ప్యానల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయులకు జీరో సర్వీసు తో కూడిన బదిలీలతో పాటు స్కూల్ అసిస్టెంట్స్ కు పి.జి.హెచ్.ఎం పదోన్నతులు చేపట్టాలనే ఉద్దేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు తయారు చేసి ముఖ్యమంత్రి అనుమతి కోసం సి.ఎం.వో కార్యాలయం కు పంపినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కూడా జీరో సర్వీసు తో కూడిన బదిలీలు చేపట్టాలని, దానితో పాటు ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్స్ పదోన్నతులు, మిగులు భాషా పండితులకు, ఎస్.జి.టి లకు ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు ప్రభుత్వాన్ని కోరారు. కేవలం పి.జి హెచ్.ఎం లకు మాత్రమే జీరో సర్వీసు తో బదిలీలు, స్కూల్ అసిస్టెంట్స్ పిజి హెచ్.ఎం పదోన్నతులు చేపట్టడం ద్వారా క్రింది స్థాయిలో ఖాళీలు ఏర్పడడంతో విద్యాప్రమాణాలు కుంటు బడే ప్రమాదం ఉంది. అలాగే విద్యాబోధన లో, ఫలితాలలో తీవ్ర ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు . ఈ ఆటంకాలను అధిగమించడం లలో భాగంగా పి.జి.హెచ్.ఎం లతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికి కూడా జీరో సర్వీసు తో కూడిన బదిలీలు యస్.జి.టి లకు, మిగులు భాషా పండితులకు పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జరూపుల గోవింద్ ,శేఖర్,రవి పాల్గొన్నారు.

## 29న నిజామాబాద్‌లో

# పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

### -సభను విజయవంతం చేయండి: డా. రఘు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూన్ 25:** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా జూన్ 29న నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాల యాన్ని అధికారికంగా ప్రారంభిం చనున్నా రు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా, విజయవం తంగా నిర్వహించేందుకు కోరుట్ల నియోజక వర్గంలోని బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర బీజేపీ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో బుధవారం చురకలు ప్రతినిధితో మాట్లాడిన డా. రఘు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పసుపు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు రైతుల తరఫున, కోరుట్ల నియోజకవర్గ ప్రజల తరఫున ఎంపీ అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే, వ్యవసాయ రంగం సహా అన్ని విభాగాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## అంగన్ వాడీల హామీలు నెరవేర్చకుంటే జూలై 9 నుండి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 25:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడీల హామీలు నెరవేర్చకుంటే జూలై 9 నుండి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టను న్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి తెలిపారు. బుధవారం కోరుట్ల లో ఆమె మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల మేరకు అంగన్ వాడి ఉద్యోగులంతా సమ్మెలో చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఐసిడిఎస్ స్థాపించి 50 ఏళ్లు అవుతున్నా ఐసిడిఎస్ ను శాశ్వత సంస్థగా అంగీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీడీఎస్ పై వివక్ష చూపుతున్నారని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో అంగన్ వాడి టీచర్లు, ఆయాల సమస్యల పరిష్కారానికి సమ్మె కు దిగుతున్నట్లు వివరించారు. అంగన్ వాడీ టీచర్ల, ఆయాల ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఐసిడిఎస్ ను శాశ్వత సంస్థగా ఏర్పాటు చేసి పూర్తి స్థాయి బడ్జెట్ కేటాయించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10లక్షలు, 10 వేల పెన్షన్, గ్రాట్యూటీ పిఎఫ్, ఈఎస్ఐ, అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు అందజేసి అంగన్ వాడి టీచర్లు, ఆయాలకు ఆరోగ్య భద్రతకల్పించాలన్నారు.

## ఎల్ఐసి అడ్వైజర్‌ను

# సన్మానించిన రీజినల్ మేనేజర్




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (25):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన ఎల్ఐసి అడ్వైజర్ దేశెట్టి జివన్ ను బుధవారం కరీంనగర్ లో జరిగిన ఎల్ఐసి గ్రేట్ ఆర్ఎం మార్కెటింగ్ క్వాలిఫైయర్స్ మీట్ కు కాంపిటేషన్లో నాలుగు పాలసీలు మరియు ఒక లక్ష మొదటి ప్రీమియం సాధించి మీటింగ్ కు అర్హత సాధించిన ఏజెంట్ దేశెట్టి జీవన్ ను కరీంనగర్ ఎల్ఐసి రీజినల్ మేనేజర్ ఎం రవికుమార్ సన్మానించారు. కేవలం రెండు రోజుల్లోనే ఈ అర్హత సాధించిన ఏజెంట్ జీవన్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సీనియర్ బ్రాంచ్ డివిజన్ మేనేజర్ శివ నాగ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్, 25 :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని నిరుద్యోగులకు జూన్ 28న కోరుట్ల పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవా లని కోరుట్ల పట్టణ బిఆర్ ఎస్ పార్టీ 20వ, వార్డు ఇంచార్జీ భూ పెల్లి నగేష్ అన్నారు.బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ జూన్ 28న ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు 50కి పైగా ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి సుమారు రెండు వేలకు పైగా ఉద్యోగాలను కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళాను నిర్వహి స్తున్నారని, కోరుట్ల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు పదవ. తరగతి ఇంటర్మీడియట్ .డిప్లొమా ఐటిఐ. ఫార్మసీ .డిగ్రీ ఇంజనీరింగ్ .పోస్ట్ గ్రాడ్యుయేషన్ .పూర్తిచేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల పట్టణ 20వ వార్డు ఇంచార్జీ భూ పెల్లి నగేష్.నాయకులు బింగి సంతోష్ .కటుకం రవి నూనె పోశెట్టి కోరారు.

## పసుపు బోర్డు కార్యాలయ

# ప్రారంభానికి తరలి రావాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (25):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గ్రామలలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బాయి లింగారెడ్డి అధ్వార్యం లో ఇబ్రహింపట్నం, వర్షకోండ, వేములకుర్తి తదితర గ్రామలలో రైతులను,నాయకుల ను కలిసి ఈ నెల 29న నిజామాబాద్ లో జరిగే పసుపు బోర్డు కార్యలయం ప్రారంభ కార్యక్రమనికి భారతదేశ హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని రైతుల 40సంవత్సర కళా నెరవేర్చునా నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలుపుతు కార్యక్రమనికి రావలని సుచించారు. రైతు సమ్మేలనం కార్యక్రమనికి ఇబ్రహీంపట్నం మండల నుండి రైతులు, మహిళలు,యువత బీజేపీ కార్యకర్త, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జాయింట్ కన్వీనర్ వెంకటస్వామికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (25):** టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ మరియు సమాచార హక్కు విభాగం కమిటి రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇబ్రహింపట్నం మాజీ ఎంపిపి సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి నియమితులైన సందర్భంగా ఇబ్రహిమపట్నం మండలంలోని గోధూరు గ్రామంలో గ్రామ ప్రముఖులు, మిత్రులు బుధవారం శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ కోటగిరి వెంకటస్వామి మొదటినుండి అభ్యుదయ భావాలు కలిగి, ఎల్లప్పుడూ గ్రామ సంక్షేమం కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నిస్వార్థ నాయకుడిగా, సేవకుడిగా, విద్యావేత్తగా గుర్తింపు పొంది పార్టీని నమ్ముకుని పార్టీకోసం అహర్నిశలు చేసిన కృషిని గుర్తించి పార్టీలో మంచి పదవిని పొందడం మాకు మా గ్రామ ప్రజలకు గర్వకారణమని గ్రామ ప్రముఖులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ లు గోధూరు మురళి, చెట్ల చంద్రశేఖర్ గౌడ్, సోమ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవితేజ, వీడీసీ మాజీ చైర్మన్ భూరం సంజీవ్, భూరం నారాయణ, రాడారపు రాజు, మాదం రాజన్న, గురుడు రాజగంగారాం, దురిశెట్టి నర్సింహా రాజు, ఒల్లాడపు సుందరయ్య, శంకర్, చల్ల శంకర్, మ్యాన సత్యం, రాజారెడ్డి, చీమల శ్రీనివాస్, కోటగిరి క్రాంతి కుమార్, కోటగిరి చైతన్య, కోటగిరి సిద్దార్థ, చీమల రాజు, శ్రీకర్, రాజేష్, ప్రవీణ్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ఆంధ్ర ప్రభ రిపోర్టర్ జూపాక కిరణ్ కడుపు నొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం ఆసుపత్రి నుండి ఇంటికి రావడంతో విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కొప్పుల తోపాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంచెందర్ గౌడ్, జూపాక కుమార్,మూగల సత్యం, పెద్దూరి భరత్,రంగు తిరుపతి, బందెల నరసయ్య, ఎర్రోళ్ల మహేష్,కనపర్తి సుదాకర్ రావు,గుండ జగదీశ్వర్, కొప్పుల సురేష్,భుపెల్లి జానీ,నక్కసురేష్  ద్యావన పల్లి శివారాజం,ఒల్లల విజయలక్ష్మి,చెన్న చంద్రమౌళి, లావణ్య,మూగల భాను,గుమ్ము ల అజీత్,మంత్రి మహేష్,మంత్రి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా సీఎం సార్ మాకేదీ రుణమాఫీ.
### -కాంగ్రెస్ ప్రభుత్వమా మేమేం పాపం చేశాం



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 25 :** అయ్యా సీఎం సార్ మాకేదీ రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వమా మేమేం పాపం చేశాం అంటూ మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రుణమాఫీ కానీ రైతులు ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసి బుధవారం కాంగ్రెస్ పాలన తీరుపై అసహనంతో చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి ఆర్భాటం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రూ.2లక్షలు వడ్డీతో పెరగడం వల్ల రైతులను అనర్హులగా పెట్టి రైతుల కండ్లల్లో మట్టికొట్టారు. కొద్దిమంది రైతులకే రుణమాఫీ చేసి రైతులు పండుగ చేసుకొండనడం సరికాదని ఇప్పటికై సంబందిత అధికారులు పర్యవేక్షించి నిజనిర్ధారణ చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసినందుకా సంబరాలు..?



**చురకలు విలే కరి, గొల్లపల్లి, జూన్ 25 :** గొల్లపల్లి మం డల కేంద్రంలో నిర్వహించిన రైతు సంబరాలు చూస్తే విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఆవారి చందు విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు ఒక్క దఫా కూడా రైతు భరోసా సరిగా ఇవ్వకుండా, కనీసం గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా కూడా పూర్తి చేయకుండా రైతు సంబరాలు అంటూ చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగు భూమి కె రైతు బంధు ఇస్తాం అని చెప్పి బీరాలు పలికి,15 నెలల తరువాత స్థానిక ఎన్నికలు దృష్టి లో పెట్టుకొని అందరికీ రైతు భరోసా వేయడం వీరికి రైతుల పట్ల కనీస చిత్తశుద్ధి లేకుండా కేవలం ఎన్నికల కొరకే రైతు బంధు అనే విధంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేశారని ఆరోపించారు. గతంలో ఉన్న పచ్చి రొట్ట విత్తనాల ధరకి 3 రెట్లు రేటు పెంచినందుకు సంబరాల అని ఎద్దేవా చేశారు.ఈ రైతు బంధు కేవలం ఎన్నికల బంధు అని ప్రతి రైతు కి అర్థం అయిందని రాబోవు స్థానిక ఎన్నికల్లో మీకు రైతులు బుద్ధి చెప్తారని అన్నారు.

# సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి




**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 25:** ప్రపంచంలోని 210 దేశాలకు పైగా సేవాభావంతో పనిచేస్తున్న సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అని 320జి డిస్టిక్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ 2024- 25 సంవత్సర కాలంలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై సమావేశం నిర్వహిం చారు. అనంతరం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. లయన్స్ క్లబ్ ప్రధానంగా ఆరోగ్యం, విద్య, పర్యావరణం, విపత్తు సహాయం,మానవతా సహాయం వంటి రంగాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.లయన్స్ క్లబ్ అనేది ఒక అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ అని ఇది వివిధ దేశాలలో అనేక క్లబ్‌లను కలిగి సేవ కార్యక్రమాలను చేపట్టిందన్నారు.లయన్స్ క్లబ్ తమ ప్రాంతంలోని అవసరాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి,వాసం ప్రసాద్, వాసం స్వామి,కొత్తపెల్లి రంజిత్,బొడ్గం అంజిరెడ్డి,కటకం కళ్యాణ్, కొమ్మ కంటి నవీన్,ఏలిగేటి అనిల్, గంట్యాల ప్రవీణ్,కనపర్తి శ్రీనివాస్,బెక్కం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులు




**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 25:** ప్రజలకు ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థలకు వారధిగా పనిచేస్తు సమాజ అభివృద్ధికి పాత్రికేయులు పాటుపడుతున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని పాత్రికేయులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలను గుర్తించి వార్త రూపంలో క్రోడీకరించి అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులు అవుతున్నారని పాత్రికేయులను కొనియాడారు.లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వార్తగా మలిచి ప్రజలకు చేరవేస్తూ మరింత మంది సేవ చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,జడ్ సి శంకర్,ఆడెపు మధు,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి,వాసం ప్రసాద్,కొత్తపెల్లి రంజిత్,బొడ్గం అంజిరెడ్డి,నవీన్,ఏలిగేటి అనిల్,గంట్యాల ప్రవీణ్,బెక్కం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసవి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగన్,పాత్రికేయులు సింగిడి శంకర్,చింతకుంట సాయికుమార్,సురేష్ పాల్గొన్నారు.

## ధర్మపురిలో సంవిదాన్ హత్య దివస్



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 25:** ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం ధర్మపురి పట్టణంలో హత్య దివస్ సందర్భంగా ఎమర్జెన్సీ లో ఇబ్బందులకు గురైనటువంటి వారిని సన్మానించారు. ధర్మపురి పట్టణంలో ఎనిమిది మందిని అక్రమ అరెస్టులతో ఇబ్బందులు గురి అయ్యారని వారిలో ధర్మపురి కి చెందిన లక్ష్మీ నరసయ్యని అనే వ్యక్తి పడ్డారని అప్పటి కాంగ్రెస్ 21 నెలలు వారి పదవిని కాపాడుకోవడం కోసం ప్రజలను తీవ్రమైన ఇబ్బందులు గురిచేసిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ 50 యాభై ఏళ్ళు కాంగ్రెస్ చేసిన దమనకాండను నిరసిస్తూ రాజ్యాంగ ఆసన దినం సంవిదాను హత్య దివస్ గా భారతీయ జనతా పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని ఎదురొడ్డి పోరాడిన ప్రజాసైనిక పరిరక్షణ అందరికీ ఈ సందర్భంగా జోహార్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కార్యక్రమ జిల్లా కో- కన్వీనర్ పిల్లి శ్రీనివాస్ మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి కార్యక్రమ మండల ఇన్చార్జ్ ఓగేటి అంజన్న ప్రధాన కార్యదర్శి వినోద్ స్థంభంకాడి శ్యామ్, నరసయ్య కంచి రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 25:** గొల్లపల్లి మండలం బిబిరాజ్ పల్లి మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య గత రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోగా బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం బాధిత కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం మల్లన్న పేటకు చెందిన గొల్ల మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జలంధర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు బుచ్చయ్య మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 24 :** రిటైర్డ్ ఉపాధ్యాయుడు బుచ్చయ్య సారు మంగళవారం హైదరాబాదులో అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట ప్రైమరీ పాఠశాలలో నాలుగు దశాబ్దాలుగా విధులు నిర్వహించి పాఠశాల పేరును బుచ్చయ్య సారు పాఠశాలగా పిలుచుకునే విధంగా చేశారు. కాగా ఆయన సతీమణి రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. బుచ్చయ్య సార్ కు ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ హైదరాబాదులోని వారి నివాసంలో మృతి చెందారు. బుచ్చయ్య సారు బడిలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖులందరూ అఆలు దిద్దినోళ్లే.. ఈ సందర్భంగా బుచ్చయ్య సారు మృతికి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు వద్నాల నరసయ్య, సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రామిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాలెడ్డి పలువురు సంతాపం తెలిపారు.

## ట్రాక్టర్స్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 25:** వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఈదునూరి పైడి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ట్రాక్టర్ యూనియన్ సభ్యులందరూ రెండోసారి కూడా ఎన్నుకున్నందున వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ ఎలాంటి సమస్యలైనా ముందుండి పరిష్కరిస్తానని వారికి పైడి కుమార్ మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పైడి కుమార్ తో పాటు వైస్ ప్రెసిడెంట్ కొలుగూరి నరసయ్య సభ్యులు అడిగోప్పుల సంపత్ సోరుపాక రమేష్ కాసర్ల బుచ్చయ్య నల్లగాషా శ్రీనివాస్ యాదవ్ మిగతా సభ్యులు పాల్గొన్నారు

## బ్యాంకులో 5 లక్షలు డ్రా చేసుకొని ఇంటికి వెళ్ళుతున్న ఓ మహిళ

### -వెంబడించిన గుర్తు తెలియని దుండగులు

### -చాకచక్యంగా తృటిలో తప్పించుకున్న మహిళ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 25 :** నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంకులో 5 లక్షల రూపాయ లు డ్రా చేసుకొని ఇంటికి వెళ్ళుతున్న ఓ మహిళను గుర్తు తెలియని దుండగులు ఇద్దరు ఆమెను ఐఓబి బ్యాంకు నుండి గ్రోమోర్ సెంటర్ వరకు వెంబడించారు, ఆమే అతి చాకచక్యంగా అది గమనించి తిరిగి బ్యాంకు కు వెళ్ళి జరిగిన విషయాన్ని బ్యాంకు సిబ్బంది కి తెలిసిన వారికి తెలిపి అప్రమత్తమయినంతలోనే అది గమనించి దుండగులు సమీపంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఏమాత్రం భయం లేకుండానే పోలీస్ స్టేషన్ ముందు నుండి ఇరువురు బైకు పై పారి పోయారని ఆమే చెబుతుంది.ఇరువురు గుర్తు తెలియని దుండగులు బ్యాం కులో క్యాష్ కౌం టర్ వద్ద రెక్కి నిర్వహించినట్లు తెలుస్తోంది. పోలీసులు ఐఓబి బ్యాంకు నుండి పోలీస్ స్టేషన్ వరకు సిసి కెమెరా ఫూటేజీలను పరిశీలిస్తే గుర్తు తెలియని దుండగుల ఆచూకీ తెలిసే ఆవకాశాలు లేకపోలేదని పలువురు అంటున్నారు

# కాంగ్రెస్ సేవాదళ్‌ను విస్తృతం చేయాలి

### -ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జూన్ 25 :** స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ని బుధవారం రోజున హనుమకొండ లోని ఎమ్మెల్యే గృహములో హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకె ళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను గెలిపించుటకు కృషి చేయా లని చెప్పారు. హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతంగా ప్రచా రం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమ కొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి. యాదగిరి, పరకాల నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, జల్లెల్ల కృష్ణమూర్తి, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా బండ మాధురి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25.:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కల్వచర్ల గ్రామ ఉపసర్పంచ్ గా సేవలు అందించి అనారోగ్యం కారణంతో శివైక్యం అయిన బండ ప్రసాద్ కూతురు తన నాన్న గారి సేవ వారసత్వాన్ని అందిపుచ్చుకొని తను చదువుకొన్న న్యాయవాది వృత్తి ద్వారా న్యాయ సేవ చేయడానికి బండ మాధురి ముందుకు రావడం జరిగింది.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో చురుగుగా పాల్గొనడం జరుగుతుంది. ఈరోజు హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రి వర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దూదిళ్ళ శ్రీను బాబు ఆశీస్సులతో టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ చేతుల మీదుగా హైకోర్టు ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్ టి ఐ జాయింట్ కన్వీనర్ గా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లకు, నాయకులకు అందుబాటులో ఉం టూ ప్రతి ఒక్కరికి సహాయం చేస్తామని అలాగే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటానని తెలుపుతూ ఇట్టి నియమానికి కృషి చేసిన సింగరేణి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వచర్ల గ్రామానికి చెందిన బండ మాధురి నియామకం పట్ల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలిపారు.

# బాల శివప్రసాద్‌ను సన్మానించిన విశ్వకర్మ సంక్షేమ సంఘం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాల్వ శ్రీరాంపూర్) జూన్ 25.** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శ్రీ విరాట్ విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుద వారం జర్నలిస్టు బాలే శివప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల పెద్ద పల్లి జిల్లాలో జరిగిన టి యు డబ్ల్యు జే జిల్లా కమిటీ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల ఒక దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్ట్ శివప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా గంగారం గ్రామ విశ్వకర్మ సంక్షేమ సంఘం ఘనం గా సన్మానించింది. ఈ సందర్భంగా శాలువా కప్పి స్వీట్లు తినిపించి సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు పనిచేస్తార న్నారు. జర్నలిస్టు వృత్తి సమాజంలో వెలకట్టలేనిదని నిత్యం సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు తెలిసే విధంగా కృషి చేస్తారన్నారు. బాలే శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేయడం అభినందనీయమని మరిన్ని పదవులు అధిరోహించి సదా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాల న్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ధరణి మణికంఠచారి, ఉపాధ్యక్షులు రంగు సదానందం, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సేపూరి కనుకాచారి, కోశాధికారి రావుల సంపత్ చారి, గౌరవ సలహాదారులు బొజ్జ వెంకటేశ్వర్లు, ధరణి బిక్షపతి, సభ్యులు మునిగంటి దేవేంద్ర చారి, కందుకూరి రాజన్న, సేపూరి రవీంద్ర చారి, కందుకూరి రవి కిరణ్, సేపూరి సుమన్, రంగు నారాయణ, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీసింగ్ సెంటర్‌కు ఈ నెల 30న వేలం పాట

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) జూన్ 25. :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ లో వాటర్ సర్వీసింగ్ సెంటర్ కు ఈనెల 30న వేలంపాట నిర్వ హించడం జరుగుతుందని ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి పట్టణ అవకాశాన్ని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, పెద్దపల్లి మందు గల సర్వీసింగ్ సెంటర్‌ను అద్దె ప్రాతిపదికన కేటాయిం చుటకు వేలం జరిగినది వేలంపాటలో పాల్గొన్న వ్యక్తి సర్వీసింగ్ సెంటర్ ను



నడపలేకపోయాడు. దీంతో కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చెయ్యడం జరి గింది. ఈనెల 30న ఉద యం 11.00 గంటలకు ప్ర భుత్వ ఐ.టి. ఐ. పెద్దపల్లి నందు మరల వేలం జరుపబడును. ఇట్టి వేలంలో ఆసక్తి గల అభ్యర్థులు తేది: 23.06.2025 నుండి 27.06. 2025 వరకు ప్రభుత్వ ఐ.టి.ఐ పెద్దపల్లి కార్యాలయము పని వెళలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధరఖాస్తు పొందగలరు. ఇట్టి ధరఖాస్తు తో పాటు రూపాయలు 15000/- ధరావతు మొత్తం (ఈ ఎండి) డిమాండ్ డ్రాఫ్ట్ రూపిణ ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐ.టి.ఐ పెద్దపల్లి పేరుపై చెల్లుబాటు యగు విధముగా తేదీ : 27. లోపు సాయంత్రం 5.00 గంటల లోపు ప్రభుత్వ పారిశ్రామి క శిక్షణ సంస్థ, పెద్దపల్లి కార్యాలయములో దాఖలు పర్చగలరని బసిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ తెలిపినారు. సెల్ : 9703113881

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య

**-ఘటనకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి**

**-ఈ ఘటనకు మంత్రి సీతక్క బాధ్యత వహించాలి**

**-భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా సీఎం చొరవ చూపాలి**

**-టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25 :** తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడనే నెపంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణ దాసు అశోక్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారిదిగా నిలుస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జరిగే లోపాలను ఎత్తిచూపడం జర్నలిస్టుల విధి అని అన్నారు. జర్నలిస్టులు కావాలని తప్పుడు వార్తలు రాస్తే లీగల్ గా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, వారిని భయభ్రాంతులకు గురి చేసే విధంగా భౌతిక దాడులకు దిగడాన్ని సహించేది లేదని పేర్కొన్నారు. మంగళవారం తాడ్వాయి వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిని అటకాయించి కారులో ఎక్కించి హత్యాయత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భయభ్రాంతులకు గురి చేస్తే భయపడేది లేదని, రాజకీయాల్లోకి నేతలు వస్తుంటారు, పోతుంటారని అలాంటివారిని తాము ఎంతో మందిని చూశామని, జర్నలిస్టులు శాశ్వతంగా కొనసాగుతారనే విషయాన్ని ఏ నాయకుడైన మరువకూడదని అన్నారు. జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# గొర్రెలతో గాంధీ భవన్‌కు వెళ్లడంలో దురుద్దేశం లేదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25 :** ఈనెల 23న హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ కు గొర్రెలతో వెళ్ళడంలో ఎలాంటి దురుద్దేశం లేదని యాదవ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో గొర్రెల కాపరుల సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ మాట్లాడారు. గత 20 నెలలుగా గొర్రెలు, మేకలు, పశువులకు సంబంధించిన మందులను వాటి బాగోగులను పశుసంవర్ధక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కాం గ్రెస్ పార్టీలో రాష్ట్ర ప్రభుత్వంలో యాద వుల పాత్ర లేకుండానే ప్రభుత్వము నడుస్తున్నదని ఆవేదనతో నిరసన మాత్ర మే తెలిపినట్లు చెప్పారు. యాదవుల పాత్ర లేకుండా ప్రభుత్వాలు నడవలేదని, కానీ రెండుసార్లు మంత్రివర్గ విస్తరణ జరిగినా కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో ఒక్కటి కూడా అందించలేదని పార్టీ పద వుల్లో కూడా యాదవుల ప్రాతినిధ్యం లేకుండా ఉన్నదని అవమానంగా, అగౌర వంగా భావించి మా ఆవేదనను ప్రభు త్వానికి, కన్నతల్లి అయిన కాంగ్రెస్ పార్టీకి తెలియజేయాలనే ఉద్దేశంతో గొర్రెలను గాంధీభవన్ కు తోలుకొని వెళ్లినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే నామినేటెడ్ పదవులలో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని, పశు సంవర్ధక శాఖకే ఒక మోడల్ జిల్లాగా పేరొందిన పెద్దపల్లి జిల్లాను పరిగణలోకి తీసుకొని ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులను అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి సమైక్య చైర్మన్ పదవిని పెద్దపల్లి జిల్లాకు కల్పించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబుపై ఉన్నదని అభిప్రాయపడ్డారు. నూతన ంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ బాధ్యత తీసుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ తరపున విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీలు అయిన బిఆర్ఎస్, బిజెపి యాదవులకు పార్టీ పదవులలో, నామినేటెడ్ పదవులలో మా దామాషా ప్రకారం పదవులను ఇవ్వని పక్షంలో బిజెపి, బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయాలను పెద్ద ఎత్తున గొర్రెలు, మేకలతో ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో జికెఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్, దొంగతుర్తి మాజీ ఎంపీటీసీ దాడి సదయ్య యాదవ్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన భూమిని కాపాడాలని వినతి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 25 :** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గల సర్వే నెంబర్ 619 నందు 32ఎకరాల ప్రభుత్వ భూమి నుంచి ఐదు ఎకరాల భూమి అక్రమంగా కబ్జాకు గురైందని కబ్జాకు గురైన భూమిని కాపాడాలంటూ బుధవారం ఆర్డీవో శ్రీనివాస్ కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామ పూర్వీకుల నుండి పాడి పశువుల కోసం అలాగే ప్రభుత్వం చెట్ల పెంపకంలో భాగంగా కొన్ని వేల చెట్లు నాటడం జరిగిందాని అందులో 5 ఎకరాల భూమిని పొన్నం తిరుపతి గౌడ్ అనే వ్యక్తి అక్రమంగా కబ్జా చేశాడని గ్రామస్తులందరూ ముక్తకంఠంతో ఖండిస్తూ కబ్జాకు గురైన భూమిని కాపాడి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ గ్రామ ప్రజలు కోరారు.

## అట్టి భూమి తమదేనంటున్న గౌడ సంఘం, మాధవరెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 131 అ /ఎ/ ఎ /లోని 5-23 భూమి వివాదస్పదమైంది. ఈ భూమి విషయంలో ఇప్పటికే స్థానిక గౌడ సామాజిక రెడ్డి సామాజిక వర్గాలకు కోర్టులో కేసు నడుస్తుంది. దీనిని 30 సంవత్సరాల కింద కొనుగోలు చేసి అందులో 400 ఈత తాటి వనాలు పెంచుతున్నామని కబ్జాలో కూడా తామే ఉన్నామని అట్టి వనాన్ని మాధవ రెడ్డి ట్రాక్టర్ సహాయం తో ధ్వంసం చేశాడని ఎక్సైజ్ పోలీస్ అధికారులకు గౌడ సంఘం బుధవారం ఫిర్యాదు చేసింది. వారి ఫిర్యాదు మేరకు ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వనం ధ్వంసం చేసినందుకు ట్రాక్టర్ ను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు, 5- 23 గుంటల వ్యవసాయ భూమి తనదేనని మాధవరెడ్డి అంటున్నారు, అందుకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పోలీస్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు,తమకు అమ్మి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాదవరెడ్డి తప్పుడు పట్టా చేయించుకున్నాడని గౌడ సంఘం వారు ఆరోపిస్తున్నారు.

## కనిపించకుండా పోయిన బాలుడు తాజోద్దీన్ ఆచూకీ లభ్యం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 25 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేటకు చెందిన బాలుడు తాజోద్దీన్ ఆచూకీ లభించింది.పోలీసులు బాలుడు తాజోద్దీన్ ను మీడియా సమావేశం లో చూపించారు.సోమవారం కిషన్ దాస్ పేటకు చెందిన బాలుడు యధావిధిగాపాఠశాలకు వెళ్ళాడు. రాత్రి అయినా పాఠశాల నుండి ఇంటికి రాకపోయే సరికి బాలుడి తల్లి దండ్రులు కిషన్ దాస్ పేటలో,ఎల్లారెడ్డిపేటలో ,బంధువులు,మిత్రుల ఇళ్లలో వెదికినా బాలుడుతాజోద్దీన్ ఆచూకీ లభించలేదు. పాఠశాలకు వెళ్లి తిరిగి రాని కుమారిని గురించి కంగారు పడ్డ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాలుని ఆచూకీపై గ్రామంలోని సి సి కెమెరాలు పరిశీలించారు.పరిసరాల్లో వెతకడంతో పాటు తమకున్న సాంకేతిక తను ఉపయోగించి బాలుడు తాజోద్దీన్ ఆచూకీ కనిపెట్టిన ఎల్లారెడ్డిపేట పోలీసులు ఆచూకీ లేకుండా పోయిన బాలుడిని పట్టుకొచ్చి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలుడి ఆచూకీ కనుగొన్న విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలోఎల్లారెడ్డిపేట సి ఐ శ్రీనివాస్ గౌడ్,ఎస్ ఐ రమాకాంత్,ట్రైనీ ఎస్ ఐ లక్ష్మణ్ తో పాటు బాలుడి ఆచూకీకి శ్రమించిన పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బేతిగల్‌లో చోరీ



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 25:** వీణవంక మండల పరిధి లోని బేతిగల్ గ్రామంలో మాసాడి చోక్కారావు ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు 7 గ్రాముల బంగారం,20 తులాల వెండి దొంగలిం చరని ఫిర్యాదు మేరకు ఎస్సై ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట ఏఎస్ఐ రవి సిబ్బంది ఉన్నారు.

# సీపీఎస్‌యూ భూముల సమస్యను పరిష్కరించండి

**-నష్టపరిహారం చెల్లించకుండా ప్రైవేట్ కు బదలాయిస్తే రాష్ట్రానికి నష్టం**

**-ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని కోరిన మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25.:** తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ(సీపీఎస్ యూ)లకు కేటాయించిన భూముల సమస్య పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. ఆ మేరకు బుధవారం ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామిని కలిసి వినతి పత్రం సమర్పించారు. '1960లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన కోసం హైదరాబాద్ చుట్టుపక్కల, ఇతర ప్రాంతాల్లో విలువైన భూములను రాయితీ ధరకు హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్(324.87 ఎకరాలు), హిందుస్తాన్ ఫ్లోరోకార్బన్స్ లిమిటెడ్(126.33 ఎకరాలు), ఐడీపీఎల్(551.03 ఎకరాలు), హెచ్ఎంటీ(888.05 ఎకరాలు) సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (2,272.85 ఎకరాలు), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ(3,020 ఎకరాలు) తదితర సంస్థలకు కేటాయించింది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'ప్రస్తుతం రాష్ట్రంలోని సీపీఎస్ యూల్లో కొన్ని మూతపడ్డాయి. మరికొన్నింటిలో ఉత్పత్తి నిలిచిపోయింది. ఫలితంగా ఆ పరిశ్రమలకు కేటాయించిన భూములు నిరుపయోగంగా మారాయి. కొన్ని సంస్థలు ఈ భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలకు బదలాయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి' అని చెప్పారు. 'సరైన పరిహారం చెల్లించకుండా భూములను ప్రైవేట్ కంపెనీలకు బదిలీ చేయడం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంది. ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు భంగం కలగకుండా నిరుపయోగంగా ఉన్న సీపీఎస్ యూ భూముల వినియోగానికి మార్గదర్శకాలు రూపొందించాలి' అని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లుగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# కురిసేనా వర్షం, మొలకత్తేనా విత్తనం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 25:** ముందస్తు ఋతుపవ నాలతో మురిపించిన వర్షాకాలం తో పాటు ఆడపదడప కురిసిన వర్షాలతో రైతులు వానాకాలం పంటలసాగుకు పూనుకున్నారు. కొంతమంది రైతులు పత్తివిత్తనా లు వేయడం జరిగింది, కాని వర్షం కురువక పోవడంతో కొన్ని విత్తనాలు మొలకత్తకపోగా, మొలకెత్తిన విత్తనాలు వర్షం జాడ లేకపోవడంతో మొక్కలు ఎండిపోవడం,విత్తనాలు మట్టి లోనే కుళ్ళిపోయే పరిస్థితి ఎదురుకావడంతో రైతులు వ్యవసాయ సాగు, విత్తనాలు, రసాయన ఎరువులకోసం డబ్బులు ఖర్చు చేసుకొని ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంతో పాటు పలు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రైతులు దుక్కులు దున్ని వానాకాలం పంటల సాగుకు ఎదురుచూస్తున్నారు. జూన్ నెలంతా ఉత్తర తెలంగాణ లో మందకొడి వర్షాపాతం మాత్రమే నమోదుకావడంతో పంటల సాగుకు ఇబ్బందిగా మారింది. వర్షాలు సమృద్ధిగా పడని కారణంగా చాలాచోట్ల రైతులు కప్పతల్లి ఆటలు, వరుణుడికి పూజలు చేస్తున్న సంఘటనలు చూస్తున్నాం.ఇలాంటి పరిస్థితి లో బుధవారం వాతావరణ శాఖ రైతులకు తీపి కబురు చెబుతుంది. రాగల మూడు రోజుల్లో బంగాళ ఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం కారణంగా ఉపరితల వర్తనం ద్వారా ఉత్తర తెలంగాణాలోని పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతుంది. పెద్దపల్లి, మంచిర్యాల, కొమరం భీమ్, మెదక్, తదితర జిల్లాల్లో ఉరుములతో కూడిన భారీవర్షం పడనున్నట్లు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఇదే నిజమైతే ఈ ప్రాంత రైతులకు కొంత ఊరటకలుగుతుంది.జులై మొదటివారం లో సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉంద ని కూడా వాతావరణ శాఖ వెల్లడించింది. ఏదీ ఏమైనా ముందస్తుగా ఆడపాదడపా కురిసిన వర్షాలతో సంతోషంగా పంటసాగుచేసి పత్తి తదితర విత్తనాలువేసినరైతులుమాత్రం వర్షాలు లేక తీవ్రంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారు.

## రైతులను నిండా

# ముంచినందుకా సంబరాలు?



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25 :** రైతులను నిండా ముంచినందుకే కాంగ్రెస్ పార్టీ సంబరాలు నిర్వహిస్తుందా అని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రశ్నించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్తో కలసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సార్లు రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదని, 100 శాతం రైతులకు రుణమాఫీ చేయలేదని, సన్న వడ్లకు రూ.500 బోనస్ అరకోరగా ఇచ్చి ఇప్పుడు రైతు భరోసా సంబరాలు చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసిఆర్ కాళేశ్వరం నిర్మించి ఎల్లకాలం నీళ్లు అందించారని, ప్రజల దృష్టి మరల్చడానికి సంబరాలు చేపడుతున్నారని. విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా, 100 శాతం రుణమాఫీ చేస్తే బిఆర్ఎస్ నాయకులతో సంబరాల్లో పాల్గొంటామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి మారు సాయి రెడ్డి, నాయకులు దారి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 25 :** మెట్ పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో బుధవారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్ర మాన్ని జిల్లా అధ్యక్షుడు మైలా రపు లింబాద్రి ప్రారం భించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, నాయకులు కోట సుమన్, శంకర్, ఎల్మి రవి, లక్ష్మీనారాయణ, కోట కిరణ్ కుమార్, చాద సురేస్, శ్రీనివాస్, సంతోష్, లవకుమార్, కేదార్నాథ్, శివకుమార్, రాజేష్, నవీన్, శ్రీనివాస్, సాయిరాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25 :** మావోయిస్టుల తో సంభం దాలు ఉన్నాయని ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్టలో ఉన్న ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతుం దని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్య దర్శి తాండ్ర సదా నందం హెచ్చరించా రు. మంగళ వారం కే ఎల్ మహేంద్ర భవన్ లో జరిగిన సిపిఐ రామగిరి మండల మహాసభలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి రావు సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేం దుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావో యిస్టులను, ఆదివాసీ గిరిజన ప్రజలను మారణ హోమం సృష్టించి చంపుతుం దని ఆయన విమర్శించారు. ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్ట లో ఉన్న మావోయిస్టుల తో పాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమా యక ప్రజ లు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. మావోయి స్టులు ఈ దేశ ప్రజలని, వారు ఎక్కడ నుండో రాలేదని, ఎక్కడైతే అణిచి వేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం మా వోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేత కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని ఆయ న పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, ఆరు నెలల పాటు కాల్పులు విరమణ చేశామని మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాశారని, అదేవిధంగా సిపిఐ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఐనా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసేది లేదని 2026 మార్చి లోపు మావోయిస్టుల ను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ఆయన ప్రకటించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్పోరేట్ కంపెనీల కు ఖనిజ సంపదను దోచి పెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రజలను, మావోయిస్టుల ను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తూ మారణహోమం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా దేశం లో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26 లోపు సిపిఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహాసభలను జరుపుకోవాలని, నూతన నాయకత్వం తో దేశ వ్యాప్తంగా ప్రజల సమస్యల్ని పరిష్కరించడం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ నెల 28 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా నాలుగవ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి మహాసభ లను ప్రజలు కార్మికులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య సిపిఐ, ఏఐటియుసి నాయకులు జూపాక రామచందర్, ఎం ఆర్ సి రెడ్డి, క్రాంతి, డి టి రావు, ఇప్ప గంగాధర్, సాంబశివ రెడ్డి, రంజిత్, మొండయ్య, రాజేందర్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.రామగిరి మండలం నూతన కమిటీ కార్యదర్శి గా జూపాక రామచందర్,సహాయ కార్యదర్శి గా క్రాంతి కార్యవర్గ సభ్యులు గా ఎం ఆర్ సి రెడ్డి, క్రాంతి, డిటీ రావు, ఇప్ప గంగాధర్, సాంబశివ రెడ్డి, రంజిత్, మొండయ్య, రాజేందర్, ధర్మయ్య లను ఎన్నుకోవడం జరిగింది.

# మెడికల్ కాలేజీల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 25 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మారిందని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాతో పాటు 25 మెడికల్ కాలేజీలను గత బిఆర్ఎస్ ప్రభుత్వంప్రశ్నార్థకంగా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల్లో నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు, వసతులు లేవని ఈనెల 18 హెల్త్ సెక్రటరీ, డిఎంఈ ఎన్ఎంపి ముందు ప్రత్యక్షంగా హజరు కావాలని తాఖీదులు ఇవ్వడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శమన్నారు. 26 మెడికల్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మెడికల్ విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెడికల్ కాలేజీల భవిష్యత్తును కాపాడటాని కి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.